# ఎక్కడుంది సుఖం

మైనంపాటి భాస్కర్

"'నాకు సుఖం లేదు' అనుకుంటున్నాడు ఆనందరావు ఆరోజుకి పదోసారి. "నా పేరులో తప్ప జీవితంలో ఆనందం లేదు, నాకు సౌఖ్యంలేదు, శాంతిలేదు. వ్యర్థంగా, కీడెరా బతుకుతున్నా కానీ ఎందుకు బతుకుతున్నానో తెలియదు.' ఈ మాటల్ని రోజూ తలచుకుంటున్నా అవి అరిగిపోయి మోడు బారలేదు. సరికదా పదునెక్కి అతని మనసుని మరింతగా కోస్తున్నాయి.

ప్రస్తుతం అతని బాధకి కారణం, రేపట్నుంచి మళ్ళీ ఫస్టుతారీఖుదాకా బొత్తిగా డబ్బుండదు తనదగ్గర. జీతంవచ్చిన మొదటి నాలుగైదు రోజులు తడుముకోకుండా గడిచిపోయాయి. తర్వాత నట్టుతూ నట్టుతూ పదిహేనో తారీకుదాకా గడుపుతాడు. ఆ తర్వాత అసలుదశ మొదలవుతుంది. ఇప్పుడు జేబులో మూడు రూపాయలు వున్నాయి. దానితో నెలంతా ఎలాగూ జరగదు. మధ్యాహ్నమంతా అశాంతిగా ఒకే ఆలోచనలో గడిపాడు. ఇంకా పదిహేను రోజులు ఎలా గడపడం అని. మనసు బాగా లేకపోవడంవల్ల ఆఫీసుపని సరిగా చేయలేదు. బుద్ధిమంతుల్లా పని చేసేవాళ్ళు చేస్తుంటే తను అవీ ఇవీ సర్దుతూ కాయితాలు చదువుతున్నట్టు నటిస్తూ మూడున్నరదాకా గడిపాడు మూడున్నరకు లేచి హెడ్‌క్లర్క్‌ని కాఫీకి వెళ్ళిరావడానికి పర్మిషన్ అడిగాడు. ఆయన కొద్దిగా విరసనగా చూశాడు. ఆనందరావు మంచి వర్కర్ కాదని వాళ్ళందరి అభిప్రాయం. సరిగ్గా పని చెయ్యడు. రోజుకి మూడుసార్లు కాఫీకి వెళ్తాడు సెలవులు ఎక్కువగా తీసుకుంటాడు ఆలోచిస్తూ పరధ్యానంగా నిరుత్సాహంగా ఎదుటివారి వుత్సాహం కూడా చచ్చిపోయేట్టు ఉంటాడు,

"ఆ వర్కు పూర్తిచేశారా" అన్నాడు హెడ్‌క్లర్కు.

"అప్పుడే అవుతుందా. రేపు మధ్యాహ్నం దాకా పడుతుందండీ" అన్నాడు ఆనందరావు కానీ చెయ్యదలచుకుంటే అది రెండు గంటల్లో పూర్తవుతుంది. అదే మాటన్నాడు హెడ్‌క్లర్కు.

"అయితే ఎమిటి, నేను పని చెయ్యటం లేదంటావా?"

"అదేగా అర్థం సరే, కాఫీకి వెళ్ళరండి'

ఆనందరావు నిర్లక్ష్యంగా కాఫీకి వెళ్ళాడు అతనితోపాటు ఇంకో ఇద్దరుకూడా వచ్చారు వచ్చేటప్పటికి నాలుగుంపావయింది. ఇంకో ముప్పావుగంట మళ్ళీ పేపర్లు సర్దాడు. పెన్నులో ఇంకు పోసుకున్నాడు. ఐదవుతుండగా మళ్ళీ గుబులు మొదలయింది. ఈ మూడు రూపాయలు ఖర్చయితే ఎట్లాగా అని హఠాత్తుగా ఒక నిర్ణయానికొచ్చాడు. ఇవాళ సాయంత్రం నేరుగా హోటలుకెళ్ళి,

సుష్టుగా ఇడ్లీ, కారప్పొడి, దోశె కాఫీ తీసుకోవడం, ఫస్టుషో సినిమాకెళ్ళడం ఈ అనుభవాన్ని మిగతా పదిహేను రోజులూ నెమరు వేసుకుంటూ గడిపెయ్యడం — అనుకున్నట్లే హోటల్ కెళ్ళాడు.

"ఇడ్లీ లేదుసార్" అన్నాడు సర్వర్.

ఇక్కడ కూడా పరోటా దొరికి తిన్నాడు. పూరీ కూడ తిన్నాడు కాఫీ తాగాడు. బయటకు వచ్చి కిళ్ళీ వేసుకున్నాడు. మాటముప్పై పైసలు మిగిలాయి. సినిమాకు చాలదు. ఇడ్లీ తినడం, సినిమా చూడ్డం రెండు కోరికలూ తీరలేదు. ఈ నిరుత్సాహాన్నే పదిహేను రోజులు నెమరు వెయ్యాలి. ఎలాగైనా ఆనందం కొనుక్కోవాలని పించింది. ఇంకో హోటలుకెళ్ళి మిగిలిన పైసలు పెట్టి నెస్ కాఫీ తాగాడు. నెస్ కాఫీ తాగుతూ ఎదుటివాడు తృప్తిగా ఇడ్లీ కారప్పొడి తింటూండడం చూశాడు తను ఇడ్లీ తినడం మరిచి పోయినందుకు బాధ కలిగింది. చిరాగ్గా బయటికి వచ్చాడు.

బయట మెడిసిన్ చదివే కుర్రాళ్ళు నలుగురు మడత నలగని టెరీకాటన్ బట్టల్లో చేతుల్లో స్టెత్, భుజాలమీద తెల్ల కోట్లతో నిలబడి పకపకా ఉత్సాహంతో ఇంగ్లీషులో కబుర్లు చెప్పుకుంటున్నారు. ముగ్గురబ్బాయిలు పాలిష్ చేసిన బూట్లు వేసుకొని ఉన్నారు. ఒకబ్బాయి తెల్లటి పాదాలకి అందమైన చాక్లెట్ రంగు చెప్పులు వేసుకొని వున్నాడు. నలుగురివీ బెల్ బాటమ్ ప్యాంట్లే. ఆనందరావు తన పాదాలవైపు చూసుకొన్నాడు. తనవి తెల్లగానే వున్నాయి. దుమ్ముతో నల్లటి చెప్పులుకూడా అసహ్యమైన తెలుపుకి తిరిగాయి. తన ప్యాంట్ కూడా టెరీకాటన్ దే కాని మూడేళ్ల క్రితం అప్పటి ఫాషన్ ప్రకారం సరోగా ఉతుక్కొని ఉండేటట్లు గొట్టంలాగా కుట్టించాడు రెండు పాంట్లు. అవే రోజు మార్చి రోజు ఉతికి ఇస్త్రీ చేయిస్తాడు. అందరూ బెల్ బాటమ్స్ లోకి దిగితే తను ఇంకా పాత పాంట్లలోనే ఉండి కొత్త పాంట్లు కుట్టించాలంటే నూటయాభై రూపాయలన్నా ఉండాలి.

"ఆనందరావ్" — ఆ నలుగురు కుర్రాళ్లలో ఒకడు పిలిచాడు.

ఉలిక్కిపడి చూశాడు రాజా ఎవరా పిలుస్తున్నదని.

రాజా.

ఇందాకట్నుంచీ వాళ్ళ బట్టలు చూశాడు కానీ మొహాలు చూడలేదు. రాజా తనకి ఎస్సెస్సెల్సీలో క్లాస్ మేట్. పెద్ద తెలివైనవాడు కాకపోయినా చాలా కష్టపడి చదివేవాడు. కానీ క్లాస్ వచ్చింది. మెడిసిన్ లో చేరాడు. వాళ్ళు అంత ఏకాగ్రతగా ఎట్లా చదువుతారో తనకి అర్థం అయ్యేదికాదు. తనకి ఎప్పుడూ ఏవో ఒక బాధలుంటునే ఉండేవి. చదువు మీదకి మనసు పోయేదికాదు. రాజు అట్లాకాదు. "ఇబ్బందులన్నీ మనసులో పెట్టుకోకూడదు. చదువు ముఖ్యం. నిర్లక్ష్యం చెయ్యకుండా చదివితే మనకు ఏమున్నదారి అందు అందుకనే చచ్చేట్టు చదవాలి" అనేవాడు. తను చదవలేదు.

ఇప్పుడు రాజును చూస్తేనే సిగ్గనిపించింది. రాజు అందగాడు కాదు. కానీ అందంగా కనబడుతున్నాడు అతను నలుపు. అయినా ఆరోగ్యంగా ఉండటం వల్ల బాగా బుగ్గలూ అవీ వచ్చి మిస మిసలాడుతున్నాడు. మంచి ఖరీదయిన బట్టలు వేసుకోవడం వల్ల ఆకర్షణీయంగా కనబడుతున్నాడు. చేతికి పెద్ద వాచి. మొహం మీద చిరునవ్వు లేకుండా కనబడడు.

ఆనందరావు దగ్గరికెళ్ళాడు.

రాజా తన ఫ్రెండ్స్ మధ్యనుంచి బయ

[illegible]

"ఎక్కడ. ఈ ఊళ్ళోనేనా ఉండటం?" [illegible]రించాడు

"ఆఁ"

ఎక్కడ పని చేస్తున్నావ్.

ఆనందరావు చెప్పాడు

ఏం చదివి అని రాజు అడిగేడు.

"ఏ కాలేజీలో చదువుతున్నావ్" అన్నాడు ఆనందరావు కొద్దిగా అసూయగా. తన ఈడువాడు ఖరీదయిన చదువులు చదువుతూ ఉంటే తను బోధిగుమాస్తా ఉద్యోగం చెయ్యవలసి వచ్చినందుకు తనని, తన తల్లి దండ్రుల్ని నిందించుకున్నాడు

రాజు చెప్పాడు

తర్వాత తన ఫ్రెండ్స్ వైపు తిరిగి "మీట్ మై ఫ్రెండ్ - ఆనందరావ్" అని ఒక్కొక్కళ్ళకి ఇంట్రడ్యూస్ చేశాడు వాళ్ళందరూ ఆనందరావుతో కరచాలనం చేశారు ఆ కరచాలనం చేసే పద్ధతిలో, వాళ్ళ మొహంలో కనబడుతున్న భావంలో, ఉతికి ఉతికి పాతబడ్డ బట్టల్లో ఉన్న అతని మీది నిర్లక్ష్యం కనబడుతోంది. గొప్ప తెలివివాళ్ళతో మాట్లాడానికి భయంవేసింది అతనికి.

రాజు మాత్రం మర్యాదగానే ప్రశ్నలు వేస్తున్నాడు ఆనందరావు తనకి సహజమైన పరిహాసంతో జవాబు చెప్తున్నాడు. మొత్తానికి ఈ రాజుగాడికి గర్వంలేదు అనుకున్నాడు మనసులో

ఇంతలో అటువైపు ఒక అందమైన అమ్మాయి రావడం గమనించాడు పొడుగ్గా, పొడుక్కు తగ లావుతో. స్వచ్ఛమైన బంగారపు రంగు ఒళ్ళు అతి నాజూగ్గా, మోడర్న్ గర్ల్ అనుకునే విధంగా [illegible] కట్టుకుంది. ఖరీదయిన గులాబి రంగు నేత చీరె చేతిలో తెల్లకోటు. రెప్పవెయ్యకుండా చూస్తున్నాడు. ఆనందరావు ఆ అమ్మాయి మొహంలో

# ఆరోగ్య నిధి



డా॥ ఎస్. ఆంజనేయులు

## 26. మానని గాయాలు

ఎప్పుడో ఒకప్పుడు ఏదో దెబ్బ తగిలి గాయమవటం సహజమే. మందులు వాడినా, ఒక్కొక్కసారి ఏ మందులూ వాడక పోయినా వారం పది రోజుల్లో ఆ గాయాలు మానిపోతుంటాయి. ఎప్పుడయినా మందులు వాడుతున్నా గాయాలు మానక పోతే వాటిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్న విషయం గుర్తుంచుకోవటం మంచిది. ఇలా ఎక్కువ రోజులు గాయాలు మానకపోతే — అవి చర్మపు కాన్సర్ అయినా అవుతాయి. లేదా ఆ వ్యక్తికి మధుమేహమయినా అయివుంటుంది. మూత్రపరీక్ష వల్ల మధుమేహ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు. లేదా చర్మపు కాన్సర్ అయినా మొదటి దశలో ఆపరేషన్ చేసి పూర్తిగా తీసివేయవచ్చు. అలా కాకుండా నాటు మందులు వాడుతుంటూ సమయాన్ని వ్యర్థం చేస్తే, కాన్సర్ క్రిములు శరీరంలోనికి, రక్తంలోనికి చేరుతాయి. ఆ దశలో ఆపరేషన్ చేసి ప్రయోజనముండదు మందులు వాడుతున్నా ఎక్కువ రోజులు గాయాలు మానకపోతే వైద్యుని సలహా పొందటం తప్పనిసరని గుర్తుంచుకోండి.

చిరునవ్వు వెలిగింది. వెంటనే రాజు మొహం లోకి చూశాడు. రాజు కూడా ఆ అమ్మాయి వైపు పలకరింపుగా నవ్వుతూ చూస్తున్నాడు. అలాగే నెమ్మదిగా నడుస్తూ దగ్గరగా ఉన్న బస్‌స్టాప్ దగ్గరికెళ్ళి నుంచుంది.

రాజు అప్పటిదాకా అటే చూస్తున్నవాడు ఆనందరావు వైపు తిరిగాడు

"ఎవరు" అన్నాడు ఆనందరావు జెలసీ ఫీలవుతూ.

"మా కాలేజీ అమ్మాయే. పూర్ణిమ" అన్నాడు రాజు.

"గర్ల్ ఫ్రెండా"

అవునన్నట్లు కొంచెం ఇబ్బంది మొహం పెట్టి చిరునవ్వు నవ్వాడు రాజు. వెంటనే "ఇంత సేపు మర్చిపోయాను నీకు మారేజ్ అయిందా." అన్నాడు.

"ఆహా! ఒక పిల్లవాడు కూడా."

రాజు నవ్వాడు.

ఆనందరావుకి దిగులు ముంచుకొచ్చింది. తన భార్య అనాకారి కాదు, అందగత్తే. అయినా ఫ్యాషన్స్ తెలియవు తెలిసినా వెయ్యడానికి డబ్బులుండవు. తొమ్మిదో క్లాసు దాకానే చదివింది.

"కాఫీ తాగుదామా" అన్నాడు రాజు.

"ఇప్పుడే తాగాను."

"సరే నీకు పనేమన్నా ఉందా. లేకపోతే సరదాగా కాసేపు కబుర్లు చెప్పుకుంటూ అట్లా తిరుగుదామా. చాలా కాలానికి కలిశాం" అన్నాడు రాజు.

"పనేమీ లేదు పద."

అప్పుడు చూశాడు ఆనందరావు రాజు చేతిలో కీచెయిన్.

రాజు నేరుగా ఒక జావా మోటారు సైకిల్ దగ్గరికి నడిచాడు.

"వీడికి మోటార్ సైకిల్ కూడానా" అనుకున్నాడు ఆనందరావు కసిగా.

"నీదేనా ?"

"అవును" అంటూ తన స్నేహితుల వైపు తిరిగి చెయ్యి ఊపాడు వాళ్ళు చేతు లూపారు. ఆనందరావు కూడా నవ్వుతూ చెయ్యి ఊపాడు. కానీ అప్పటికే వాళ్ళు మాటల్లో పడి చూడలేదు

కాసేపు బజార్లో తిరిగిన తర్వాత ఆనందరావు ఇల్లెక్కడో కనుక్కొని అటు వైపు దారితీశాడు రాజు. అతనిది చిన్న పోర్షన్ అయితే అతని అదృష్టం ఏమిటంటే వున్నది రెండు గదులయినా దానికో డాబా వుంది.

గంటసేపు రాజుతో కలిసివున్న తరువాత, తను గుమాస్తానే అయినా అతను పట్టించు కోక చదువుకునే రోజుల్లోలాగే మర్యాదా మంచి తనంతో ప్రవర్తించడం చూసి ఆనందరావు మెత్తబడ్డాడు. తన యింటికి కూడా వచ్చేసరికి సంతోషం వేసింది "భోజనము చేసి వెళ్ళు రాజూ" అన్నాడు స్నేహంగా వద్దు వద్దన్నాడు గానీ గట్టిగా కాదనలేదు రాజు చివరికి ఒప్పు కున్నాడు భోజనంచేసి ఇంక వెళ్తానన్నాడు.

"వెళ్దువుగానిలే కాసేపు కూర్చో" అంటూ డాబామీదకి తీసుకెళ్ళాడు రావు.

కూర్చోగానే మొదలెట్టాడు

"రాజూ, ఇందాక నిన్ను చూసి జెలసీ ఫీలయ్యానుగాని ఇప్పుడులేదు. నా తప్పులేదు రాజూ ఉన్నప్పటినుంచీ నేను అనుకున్నది ఏదీ జరగలేదు. పెద్ద చదువులు చదివి పెద్ద ఉద్యోగాలు చెయ్యాలనుకున్నాను గుమాస్తా నయ్యాను సినిమాల్లోలా ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకున్నాను రెండు వేలు కట్నం తీసుకుని పెద్దలు చెప్పిన పిల్లను పెళ్ళా డాను. జీతంతో నెలంతా జరగదు. ఒకసరదా లేదు. సినిమాలేను. మంచి బట్టలులేవు మంచి

తిండిలేదు ఎండుగడ్డిలాంటి బ్రతుకు మాది దానికి తోడు అందరికీ అనారోగ్యాలు నాకు తరచుగా నడుమునొప్పి వస్తూ వుంటుంది."

"ఎప్పట్నుంచి?"

"సంవత్సరమౌతోంది."

"రేపొకసారి హాస్పిటల్‌కి రా పెద్ద డాక్టరుగారికి చూపిస్తాను"

"థాంక్స్ రాజూ. చెప్పొచ్చేదేమిటంటే నాకు ఎక్కడ చూసినా నిరాశ, అసంతృప్తి సుఖమనేది నా జాతకంలో లేదు. నీ లాగా అనుకున్నవన్నీ సాధించే అదృష్టవంతుల్ని చూస్తే నాకు ప్రాణం గిల గిల్లాడుతుంది"

రాజు ఆనందరావు మొహంలోకి సూటిగా చూస్తూ నవ్వాడు.

"రాజూ నువ్వు మాత్రం తక్కువ వాళ్ళ లాగా మారలేదు. నా కంటే ఎక్కువ చదివిన వాళ్ళు, పెద్ద ఉద్యోగంలో వున్న వాళ్ళు ఏదో అవహేళనగా మాట్లాడుతారు నాతో అందుకనే ఎవ్వర్తో కలవను. డబ్బులుంటే ఒక్కణ్ణే హోటలు కెళ్తాను ఒక్కణ్ణే సినిమా చూస్తాను. నా భార్యాని నాతో సినిమాకు తీసికెళ్ళడం కూడా నా కిష్టం ఉండదు. ఎక్కువగా క్లాసు టిక్కెట్లు కొనలేను. తక్కువ క్లాసుకి తీసుకెళ్ళలేను తనకి మంచి బట్టలులేవు నా సంగతి సరే సరి దరిద్రపు బ్రతుకు రాజూ."

రాజు కాస్సేపు మాట్లాడలేదు. తర్వాత. "రేపు లీవు పెట్టెయ్ తప్పకుండా పదిగంటలకి హాస్పిటల్‌కి రా పరీక్ష చేయించు కోవటమే కాదు. మధ్యాహ్నానికి నా పని అయిపోతుంది మ్యాట్నీకి వెళదాం" అంటూ లేచి నించున్నాడు. ఇద్దరూ కిందికి వచ్చారు. కలుపుగోలుగా మళ్ళీ ఇంట్లో వాళ్ళందరినీ పలకరించి వెళ్ళి వస్తానని సెలవు తీసుకున్నాడు ఆనందరావు రాజుచేతిని ఆప్యాయంగా నొక్కాడు మోటార్ సైకిల్ ఒక్క కిక్‌తో స్టార్ట్ చేసి వెళ్ళిపోయాడు రాజు.

ఆ రోజు కొద్దిగా తను కూడ మనిషిలాగ ఫీలయ్యాడు ఆనందరావు. కాబోయే డాక్టరు తనని సినిమాకు రమ్మని పిలవడమే అతనికి గొప్పగా కనుపించింది.

మర్నాడు హాస్పిటల్‌కి వెళ్ళాడు. ఆఫీసుకి లీవ్ లెటర్ పంపలేదు రేపు ఆఫీసులో చివాట్లేమోనని భయం భయంగానే వుంది. హాస్పిటల్లో వెతికి రాజుని పట్టుకున్నాడు. రాజు వెంటనే అతన్ని పెద్ద డాక్టరుగారి దగ్గరకు తీసుకెళ్ళాడు ఆయన రొటీన్‌గా చెక్ చేసి నాలుగైదు ప్రశ్నలడిగాడు. తర్వాత వెళ్ళొచ్చు అన్నట్టు తల వూపాడు. నమస్కారం చేసి బయటకు వచ్చాడు ఆనందరావు. కొద్ది క్షణాల తర్వాత రాజుకూడ బయటకు వచ్చాడు. అంతా అయ్యేసరికి పన్నెండయింది

"ఇంక వెళ్దామా" అన్నాడు రాజు. బయటికి వచ్చారు. ఎండ ఎక్కువగా లేదు. మబ్బులు పట్టి చల్లగా వుంది. నేరుగా హాస్టల్‌కి వెళ్ళారు. భోజనం చేశారు. రాజు రూంలో కాస్సేపు కూర్చున్నారు. తర్వాత సినిమాకి వెళ్ళారు. డబ్బులు రాజే పెట్టాడు. అన్నిట్లోకీ పెద్ద క్లాసు టిక్కెట్లు కొంటాడేమో అనుకున్నాడు ఆనందరావు. రాజు అట్లా చెయ్యలేదు. మధ్య తరగతి టిక్కెట్లే కొన్నాడు. ఆనందరావుకి అతను నచ్చాడు. అనవసరంగా గొప్పలకిపోయి తనలాగా వున్న రోజు ఖర్చు పెట్టి లేనిరోజు పస్తుండడు ఎప్పుడూ ఒకేస్టాండర్డ్ మెయిన్ టెయిన్ చేస్తాడు. సాయంత్రం

# మద్దె తరగతోడు

విటాయి పొట్లం కట్టించాడు
బత్తాయి పళ్ళు కొన్నాడు
సెక్కెర కేళీలు బుట్టలో ఎట్టించాడు
అన్నీ గిసి గిసి బేరమాడే కొన్నాడు
రిక్షా యెక్కి
వారే అప్పన్నా....
మా సేవగా ఎన్నెలా మండిపోతున్నావో....
య్యింకేటి బతుకుతాం అన్నాడు
అప్పన్న మెల్లిగా
వోరేన సుట్టాలొచ్చారా బాబూ....
మిటాయిలూ అయ్యా కొన్నారు అన్నాడు
యీ కర్వు రోజుల్లో సుట్టాలెందుకురా తండ్రీ
మా ముసిల్ది పిల్లలూ తెల్లారేప్పటికి
వొక్కటీ మిగల్నివ్వరు
ఎదవ సంసారానుకో....
ఆ దేము దెబ్బ దట్టుకపోతాదో కాని
నువ్వు నయ్యంరా....
అయినా యిన్ని గెంటినీలు దాగి
సుకంగా బయ్యంటావు
మాను వోటన్ని సిక్కరాలే ...
రేత్రిల్లు నిద్రట్టను
రేపు నుళ్లి యెన్ని కర్సులు
సెయ్యాలో త్రావో అని
అప్పన్న కళ్లల్లో నీలు తిరిగాయి
మద్దేసం సూసి నేన ఏడుత్తూ బత్తున్న
సంపోడు కల్ల కంటుక పోనాడు
దేముడా ఎటిది
పేదోల బాగుకోసరం రిక్షా యెక్కి
సల్లగా యింటికెల్లే
యీ మద్దె తరగతోడూ పేదోడే ....
నానూ పేదోణ్ణే ....
పచ్చి మోసం దేముడా యిది పచ్చిమోసం!

—రంకి సోమరాజు

---

హోటల్ వెళ్ళారు. ఉత్త కాఫీ మాత్రం ఆర్డరు చేసాడు రాజు. తన దగ్గర డబ్బులు లేవుగాని వుంటే ఆనందరావు ఏనే ఆర్డరు ఇచ్చి వుండేవాడు. అలవాటు ప్రకారం ఇడ్లీ కారప్పొడి దోసే, కాఫీ డబ్బుల్లేవు కాబట్టి చూస్తూ ఊరుకున్నాడు. ధనికుడిలాగ కనపడే రాజు ఉత్తకాఫీ తాగి వెళ్ళినా, సగం కాఫీ తాగివెళ్ళినా, ఎవరికీ ఎబెట్టుగా కనపడదు. ఆకలి లేక కాఫీతాగాడనుకుంటారు. అదే తను తాగితే డబ్బుల్లేక ఉత్త కాఫీనే తాగాడనుకుంటారేమో అని అతని భయం. అందుకే టిఫిన్ తిని మరీ కాఫీ తాగుతాడు. అసలు హోటల్ ఖర్చు వస్తే అతనికి ఎప్పుడూ ఇబ్బంది. సాయంత్రం విడిపోయారు వెళ్ళేముందు "రేపు పొద్దున్న హాస్పిటల్‌కి రా, రిపోర్టు వస్తుంది" అన్నాడు రాజు.

మర్నాడు మధ్యాహ్నం హాస్పిటల్‌కి వెళ్ళాడు ఆనందరావు. వెళ్ళేటప్పటికి రాజు

కొద్దిగా సీరియస్‌గా వున్నాడు. ఆనందరావుని చూడగానే బయటకు వచ్చాడు. గేటువైపు వస్తూ "ఆనందరావ్, నిజాన్ని చెప్పేస్తే భరించే ధైర్యం నీకుందా. చెప్పమంటావా" అన్నాడు

ఆనందరావు కాళ్ళు చల్లబడ్డాయి. గొంతు తడారి పోయింది. "ఏమిటి?" అన్నాడు కానీ శబ్దం బయటికి వినబడలేదు. ఒక్క క్షణం ఆగి,

"అయాం సారీ ఆనందరావ్, నీకు కాన్సర్."

వెర్రిగా చూశాడు ఆనందరావ్.

"ఫర్వాలేదు. జాగ్రత్తగా ట్రీట్ చేస్తే తగ్గవచ్చు అని ధైర్యం చెప్పాడు రాజు.

అది వినిపించుకునే స్థితిలో లేడు ఆనందరావు అతని వాలకంచూసి వెంటనే మోటార్ సైకిల్ తెచ్చి ఆనందరావుని ఇంటి దగ్గర దింపాడు.

"ఏం భయపడకు. నేను వున్నంతవరకు నీ ట్రీట్‌మెంటులో లోపం వుండదు" అని సరాసరి లోపలికివెళ్ళి ఆనందరావు భార్యతో మెల్లిగా ఏదో చెప్పి వచ్చాడు. ఆమె అర్థం కానట్లు చూసింది. "మళ్ళీ ఇంకో గంటలో వస్తా అని రాజువెళ్ళిపోయాడు. ఆనందరావు మంచమీద పడుకున్నాడు. తనకి కాన్సరా! ఎన్నాళ్ళు బతుకుతాడింకా, రాజేమీ చెప్పలేదే మళ్ళీ వస్తాడుగా ఇప్పుడు. పాతికేళ్ళకే తనకి నూరేళ్ళు నిండుతాయా! ఉన్నట్టుండి దుఃఖం వచ్చింది. ఎప్పుడూ తనకి కష్టాలే. కాని ఇంత పెద్ద కష్టమూ ఈసారి తన ప్రాణమే పణమా. తీసుకుని చచ్చిపోతాడా తను. మంచంపట్టి శిథిలమై తలచుకుంటే పిచ్చెక్కుతోంది ఒక్కసారిగా ప్రాణం పోతే ఫర్వాలేదు కానీ మెల్లిగా చచ్చే చావు తనకి ఒద్దు తన పెళ్ళాం, తన కొడుకు, తన తల్లిదండ్రులు వాళ్ళ గతేమిటి? తను బతికుంటే వాళ్ళకి ఏమీ లేకపోయినా పూటకింత అన్నం, పచ్చడి అన్నా వుంటుంది. తను లేకపోతే అదీ వుండదు. తను రోగంతో వస్తే వాళ్ళు ఆకలితో చస్తారు. దేముడా, దయచూడు ఇన్ని కష్టాలు నేను భరించలేను. కష్టాలు ..చటుక్కున లేచి కూర్చున్నాడు తను. కష్టాలు కష్టాలు అని తెగ గింజుకొనేవాడు ఇన్నాళ్ళు తను ఏం కష్టపడ్డాడసలు చిన్నప్పుడు తిండికి లోటు లేకుండా జరిగింది. తన "బాధల" వల్ల తను సరిగ్గా చదువుకోలేదు ఎస్సెస్సెల్సీ రెండుసార్లు తప్పి మూడోసారి పాసయ్యేటప్పటికి సరిగ్గా పాసయితే ఫర్వాలేదు గాని ఇట్లా తప్పితే నేను చదివించలేను' అని తన ఆఫీసులోనే గుమాస్తాగా చేర్పించాడు తండ్రి. తర్వాత రెండేళ్ళకే ఆయన రిటైరయ్యాడు. చదువుకోని తప్పెవరిది? ఇంకా తన అదృష్టం కొద్దీ హైస్కూలు పూర్తికాగానే వుద్యోగం దొరికింది, నిరుద్యోగ బాధలేకుండా, ఇప్పుడు చదువు పూర్తి చేసిన యువకులు ఎమ్మేదాకా చదివినా వుద్యోగాల్లేక అల్లల్లాడుతున్నారు తను అదృష్టవంతుడు కాదూ? తను డాక్టరవక పోతే మానె, ఆఫీసరు కాకపోతే పోయె కానీ నిరుద్యోగిగా మాత్రంలేడు, తన పెళ్ళి కూడా ఫెళ్ళున జరక్కపోయినా అందంగానే వుండి సర్దుకుపోయే గుణం ఉన్న అమ్మాయి వచ్చింది కూతురు కాకుండా కొడుకు పుట్టాడు. ఇవన్నీ ఉండి మంచి బట్టలు హోటళ్ళుకూ సినిమాలకు, సరదాలకు డబ్బు చాలనందుకే తను ఇన్నాళ్ళూ చాలా దౌర్భాగ్యుణ్ణనుకున్నాడు. కానీ ఇది కష్టాలా? అది దౌర్భాగ్యమా. ఇప్పుడు ఈ జబ్బు రావటంతో తెలిసింది. తనకు దేముడా రక్షించు, ఇన్ని కు

## శ్రమ - ఫలితం

విశ్రాంతి ఎరుగని శ్రమజీవీ!
నీ శ్రమకు ఫలితం ఏదీ?
పరిశ్రమించడమే నా వంతు
అయినా వస్తువులు తప్పడం లేదు
పండుగలు అసలే లేవు
కనీసం
నిత్యావసర వస్తువులకు సరిపోయే
ఆదాయంకోసం
నిరంతరంగా కృషిచేస్తున్నాను
రాత్రిందివళ్ళు పరిశ్రమలో
హవిస్సులా
నా ఆయుఃప్రమాణాన్ని
ధారబోస్తున్నాను
తర తరాలుగా వస్తున్న
నా పూరిగుడిసె మారలేదు
అదే నాకు అంతు చిక్కడంలేదు
శ్రమకు ఫలితం లేకుండా ఉంటుందా?
కానీ -
అంతా నాకు దక్కడంలేదు
మరో చోటికి చేరిపోతుంది.

— జక్కని వెంకటరాజం

ఏమీ తక్కువ చెయ్యలేదు నాకు. ఇంకొక్క అవకాశం ఇవ్వు ఈ జబ్బు తగ్గేట్లు చెయ్యి. తిరుపతి వస్తాను. ని మీద ఒట్టేసి చెప్తున్నాను. ఇకనుంచీ సంతోషంగా ఉంటాను చిన్న చిన్న ఇబ్బందులు మనసులో పెట్టుకోను, వెంకటేశ్వరా, మన్నించు

బయట మోటార్ సైకిలు శబ్దం విని పించింది బూట్లచప్పుడు, చెప్పులు వదుల్తున్న చప్పుడు, చీరెల గర గర, తన భార్య సంభ్రమంగా లేచి ఎవర్నో "రండి, రండి అని ఆహ్వానించడం, రెండు మూడు క్షణాల్లో రాజూ, వెనక పూర్ణిమా, తర్వాత తన భార్యా గదిలోకి వచ్చారు. తన కొడుకు గోడ దగ్గిర నిలబడి అందర్నీ కొత్తగా చూస్తున్నాడు.

రాజు దగ్గరకువచ్చి నాడి చూసినట్లు చూసి చెయ్యి వదిలేశాడు. "నీజబ్బు తగ్గిపోయింది ఆనందరావ్." అంటూ నవ్వాడు.

గబుక్కున లేచి నిలబడ్డాడు ఆనందరావు.

'ఏమిటీ'

"ఏం లేదు. చిన్నఫార్సు. కాన్సర్ లేదూ, ఏం లేదూ."

"మరి ఎందుకట్లా చెప్పావురా" అన్నాడు.

"నీకు నిజమైన కష్టమంటే ఎట్లా వుంటుందో రుచి చూపిద్దామని"

మంగళ వాద్యాలు మోగినట్లయింది.

"రాజూ, అర్థమైంది, నాకు కష్టాలు లేవు. తృప్తిగావుంది రాజూ, ఇంక మదనపడను."

"ఆనందరావ్. సుఖం అనేది వస్తువు కాదు అది ఒక మానసిక అవస్థ మనకంటే దురదృష్టవంతులతో పోల్చుకుంటే మనం చాలా సుఖపడుతున్నాం. మనకంటే అదృష్ట వంతులతో పోల్చుకుంటే మనది దుఃఖం. ఇప్పుడు స్కాలర్‌షిప్పుల మీద జపాన్, అమెరికా వెళ్ళి చదువుతున్నవాళ్ళతో పోల్చుకుంటే నేను దురదృష్టవంతుడి క్రింద లెక్కకాదా? పెళ్ళి సంగతి కూడా తీసుకో. నువ్వే అదృష్టవంతుడివి కాదా? అణకువగా ఉండే అమ్మాయిని చేసుకున్నావ్. నేనూ వున్నాను. నా కాబోయే భార్య నాతో సమంగా చదివి సమంగా సంపాదిస్తున్నది. ఇంక నామాట వింటుందిక" అని నిట్టూర్చాడు రాజు

ఆనందరావుకి ప్రపంచం ఆనందంగా పువ్వుల పందిరిలా కనపడింది.

★